అవును..జీడీపీ తగ్గొచ్చు

మందగమనం ఛాయలు కనిపిస్తున్నాయ్ • కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్

అభివృద్ధి పనుల ఖర్చులూ తగ్గాయని వ్యాఖ్య • పెరుగుతున్న ఆహార ధరలపై ఆందోళన

దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకుంటున్నదా?

అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం చేసే ఖర్చులు తగ్గిపోవడం జీడీపీ పతనానికి సంకేతమేనా? ధరల కట్టడి కష్టతరమైపోయిందా?

కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్.. అటు జీడీపీ, ఇటు ఆహార ద్రవ్యోల్బణంపై ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది మరి.

న్యూఢిల్లీ, నవంబర్ 20: దేశ ఆర్థిక వృద్ధి రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25) రెండో త్రైమాసికం (జూలై–సెప్టెంబర్)లో పడిపోవచ్చని కేంద్ర ప్రభుత్వ వర్గాలే చెప్తుండటం గమనార్హం. గతంతో పోల్చితే ఈసారి జీడీపీ గణాంకాలు తగ్గే అవకాశాలున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి అజయ్ సేథ్ అంటుండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఈ నెల 30న అధికారిక జీడీపీ గణాంకాలు విడుదల కానున్న క్రమంలో బుధవారం ఇక్కడ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సేథ్.. కీలక వ్యాఖ్యలే చేశారు మరి. మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ గణాంకాలు పెద్దగా తగ్గకపోవచ్చంటూనే 6.5–7 శాతంగా ఉండొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరం (2023–24) దేశ జీడీపీ 8.2 శాతంగా నమోదైంది. ఇక ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్బీఐ వేసిన అంచనా కూడా 7.2 శాతంగా ఉన్నది. మరి దానికంటే తక్కువకే జీడీపీ లెక్కల్ని సేథ్ చెప్తుండటం.. భారతీయ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకుంటున్నదనడానికి సంకేతమేనన్న అభిప్రాయాల్ని వినిపించేలా చేస్తున్నది.

అభివృద్ధికే అంతంతే..

కేంద్ర ప్రభుత్వం దేశంలో అభివృద్ధి పనుల కోసం పెట్టే ఖర్చులూ తగ్గిపోయాయని అజయ్ సేథ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను ప్రకటించిన బడ్జెట్‌లో ప్రభుత్వ మూలధన వ్యయం లక్ష్యాన్ని రూ.11.11 లక్షల కోట్లుగా మోదీ సర్కారు పెట్టుకున్నది. గత ఆర్థిక సంవత్సరం ఇది రూ.9.5 లక్షల కోట్లుగా ఉన్నది. అయితే ప్రథమార్ధం (ఏప్రిల్–సెప్టెంబర్ కాలవ్యవధి)లో 37.3 శాతమే ఖర్చు పెట్టగలిగామని, నిరుడు ఇదే వ్యవధిలో నిర్దేశిత లక్ష్యంలో 49 శాతం ఖర్చు జరిగిందని సేథ్ గుర్తుచేశారు. దీంతో రకరకాల అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరుగలేదని చెప్పకనే చెప్పారు. ఈ క్రమంలో గవర్నమెంట్ క్యాపెక్స్ ముందుకు కదలకపోవడం ఆర్థిక ఇబ్బందికర పరిస్థితుల్నే సూచిస్తుందని నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం కూడా పోయినసారి పెట్టినంతే అభివృద్ధి పనుల ఖర్చులుండవచ్చని సేథ్ సంకేతాలిస్తుండటం గమనార్హం.

ఆహార ద్రవ్యోల్బణంపై..

ఆహార ధరలు ఆందోళనకరంగా ఉన్నాయని అజయ్ సేథ్ అన్నారు. గత నెల అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 6.21 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్బీఐ పెట్టుకున్న 6 శాతం లక్ష్యాన్ని మించి ఇది ఉండటం.. రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాల్ని బాగా తగ్గించేసింది. టోకు ధరల సూచీ కూడా పెద్ద ఎత్తునే ఎగబాకింది. ఈ క్రమంలో ఆహార ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యగానే పరిణమించిందని సేథ్ వ్యాఖ్యానించారు. అయితే ఓవరాల్‌గా ద్రవ్యోల్బణం నుంచి ఎదురయ్యే సవాళ్లు ఏమీ ఉండకపోవచ్చనే విశ్వాసాన్నే వెలిబుచ్చారు. కానీ వరుసగా పెరుగుతున్న ఆహార, వస్తూత్పత్తుల ధరలు అటు మార్కెట్‌ను, ఇటు దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగానే తయారవుతున్నాయి. కిలో కూరగాయలు రూ.60–100 పలుకుతుండగా, పప్పుధాన్యాలు రూ.100–180కి అమ్ముడుపోతున్నాయి. వంటనూనెలు, మాంసం, గుడ్లు, చేపలు అన్నింటి ధరలూ పెరిగిపోయాయి. అయినప్పటికీ ధరల కట్టడిలో ప్రభుత్వ చర్యలు శూన్యమన్న విమర్శలు పేద, మధ్యతరగతి వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

క్యూ2 వృద్ధి 6.5 శాతమే: ఇక్రా

దేశ జీడీపీ ఈ జూలై–సెప్టెంబర్‌లో 6.5 శాతంగానే నమోదు కావచ్చని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. భారీ వర్షాలు, కార్పొరేట్ సంస్థలు ప్రకటించిన నిరాశాజనక ఆర్థిక ఫలితాలే వృద్ధిరేటు అంచనాలు తగ్గేందుకు కారణంగా ఇక్రా పేర్కొన్నది. ఈ క్రమంలో పారిశ్రామిక రంగం ముఖ్యంగా గనులు, విద్యుదుత్పత్తి రంగాల్లో మందగమనం ఛాయలు కనిపిస్తున్నాయని చెప్పడం గమనార్హం. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో దేశ జీడీపీ 6.7 శాతంగా ఉన్నది. మరోవైపు నగర–పట్టణ మార్కెట్లలో డిమాండ్ పడిపోయిందంటున్న నేపథ్యంలో ఈ అంచనా ప్రాధాన్యతను సంతరించుకున్నది.

• ఓటేసిన కార్పొరేట్లు..

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కార్పొరేట్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, ముకుంద సీఎండీ నీరజ్ బజాజ్ ఉన్నారు. రిజర్వు బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎయిర్‌టెల్‌తో జట్టుకట్టిన నోకియా

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఫిన్‌లాండ్‌కు చెందిన టెలికం గేర్ల సరఫరా సంస్థ నోకియా.. ప్రముఖ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ నుంచి భారీ ఆర్డర్ పొందింది. దేశంలోని వివిధ రాష్ర్టాలు, నగరాల్లో 4జీ, 5జీ ఉపకరణాలు అమర్చేందుకుగాను కోట్లాది రూపాయల ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం 5జీ నెట్‌వర్క్‌కు సంబంధించి బేస్ స్టేషన్ల ఏర్పాటు, బేస్‌బ్యాండ్ యూనిట్లు తదితర ఉపకరణాలు అమర్చనున్నది. ప్రస్తుతం 4జీ నెట్‌వర్క్‌కు సంబంధించి మల్టీ బ్రాండ్ రేడియోలు, బేస్‌బ్యాండ్ ఎక్విప్‌మెంట్ అమర్చేందుకు ఈ కాంట్రాక్టు కుదిరినట్లు తెలిపింది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నదని భారతీ ఎయిర్‌టెల్ వైస్ చైర్మన్, ఎండీ గోపాల్ విఠల్ తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా నోకియాతో కలిసి పనిచేస్తున్నట్లు, 2జీ, 3జీ, 4జీ, 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి సంస్థ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. ఈ ఒప్పందంతో గ్రీన్ 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి దోహదం చేయనున్నదని, అలాగే ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లో విద్యుత్ ఆదా కావడంతోపాటు కాలుష్యం తగ్గనున్నదన్నారు.

యాపిల్ ఇండియా లాభం 2,746 కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 20: ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ ఇండియా ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,745.7 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,29.6 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం ఎగబాకినట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఉత్పత్తులకు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండటం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. అలాగే సంస్థ ఆదాయం కూడా ఏడాది ప్రాతిపదికన 36 శాతం ఎగబాకి రూ.49,321.8 కోట్ల నుంచి రూ.67,121.6 కోట్లకు చేరుకున్నది. యాపిల్ బ్రాండ్‌తో మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లు, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను విక్రయిస్తున్నది. ఇదే సమయంలో కంపెనీ నిర్వహణ ఖర్చులు కూడా రూ.63,397 కోట్లకు పెరిగినట్లు వెల్లడించింది. దీంట్లో ఉద్యోగులపై పెట్టే ఖర్చు ఏడాది ప్రాతిపదికన 18 శాతం అధికమై రూ.2,599 కోట్లకు పెరిగినట్లు తెలిపింది.

రెండో స్థానంలో యాపిల్

మార్కెట్ విలువ ఆధారంగా యాపిల్ సంస్థకు రెండో స్థానం లభించినట్లు కౌంటర్‌పాయింట్ రీసర్చ్ వెల్లడించింది. 21.6 శాతం వాటాతో సామ్‌సంగ్ తొలి స్థానంలో ఉంది. మరోవైపు, ఒక్కో షేరుకు రూ.9.43 లక్షల చొప్పున 35 వేల షేర్లకు రూ.3,302 కోట్లను మధ్యంతర డివిడెండ్ రూపంలో చెల్లింపులు జరిపింది.

జోయాలుక్కాస్ వివాహ ఆఫర్లు

హైదరాబాద్, నవంబర్ 20: ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ జోయాలుక్కాస్..వివాహ ఉత్సవ ఆఫర్లను ప్రకటించింది. ఈ ఆఫర్లలో భాగంగా లక్ష రూపాయల విలువైన బంగారు ఆభరణాలను కొనుగోలు చేసిన వారికి ఉచితంగా 10 గ్రాముల వెండి బార్‌ను అందిస్తున్నది. దీంతోపాటు డైమండ్లు, ప్రెషస్ స్టోన్లపై 25 శాతం తగ్గింపు ధరకు విక్రయిస్తున్నట్లు జోయాలుక్కాస్ ఎండీ,

చైర్మన్ జాయ్ ఆలుక్కాస్ తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు డిసెంబర్ 1 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని చెప్పారు. ఈ ఆఫర్లు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జోయాలుక్కాస్ షోరూంలలో లభించనున్నాయి.

మారుతి కార్లపై భారీ రాయితీ

లక్ష రూపాయల వరకు ప్రయోజనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 20: దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ..కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. పండుగ సీజన్‌లో అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉండేటంతో సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. పలు మాడళ్లను తగ్గింపు ధరకు విక్రయించడంతోపాటు అదనంగా రాయితీలు, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నది. ఎంపిక చేసిన మాడళ్లపై ఈ నెల చివరి వరకు ఈ రాయితీలు అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. వీటి వివరాలు..

ఆల్టో, ఎస్–ప్రెస్సో, సెలేరియో

మారుతి నుంచి చౌకైన కారైన ఆల్టో కే10తోపాటు ఎస్–ప్రెస్సో, సెలేరియో మాడళ్లపై రూ.50 వేల వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తున్నది. దీంట్లో మాన్యువల్ రకంపై రూ.30 వేలు, ఏఎంటీ మాడల్‌పై రూ.35 వేలు నగదు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..అదనంగా రూ.15 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కూడా కల్పిస్తున్నది. అలాగే కార్పొరేట్ డిస్కౌంట్ కింద మరో రూ.2 వేలు ఇస్తున్నది.

వ్యాగన్‌ఆర్, నూతన స్విఫ్ట్

వ్యాగన్‌ఆర్, ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన స్విఫ్ట్ పై కూడా మారుతి రాయితీ కల్పిస్తున్నది. వ్యాగన్ ఆర్‌పై రూ.25 వేల వరకు నగదు రాయితీ లేదా రూ.30 వేల విలువైన విడిభాగాల కిట్ ప్యాకేజి ఏదైన ఎంచుకోవచ్చును. దీంతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.15 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ కింద మరో రూ.2 వేలు లభించనున్నాయి. నూతన స్విఫ్ట్‌పై రూ.50 వేల వరకు రాయితీతోపాటు అదనంగా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.15 వేలు పొందవచ్చును. అలాగే డిజైర్(పాతది), బ్రెజ్జాలపై రూ.15 వేల నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేల వరకు ఇస్తున్నది.

బాలెనో, ఇతర మాడళ్లపై

ఇగ్నిస్, బాలెనోతోపాటు ఇతర మాడళ్లను కొనుగోలు చేసేవారికి లక్ష రూపాయల వరకు రాయితీ కల్పిస్తున్నది మారుతి సుజుకీ. వీటిలో ఇగ్నిస్, బాలెనోపై రూ.45 వేల వరకు నగదు రాయితీ, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, కార్పొరేట్ డిస్కౌంట్ కింద రూ.2,100 ఇస్తున్నది. అలాగే ఫ్రాంక్స్, సియాజ్‌లపై రూ.50 వేల వరకు డిస్కౌంట్‌కు విక్రయిస్తున్నది. కానీ జిమ్నీ జెటాపై అత్యధికంగా రూ.1.95 లక్షలు, జిమ్నీ ఆల్ఫాపై రూ.2.5 లక్షల తగ్గింపు ధరకే విక్రయిస్తున్నది. అలాగే ఎక్స్‌ఎల్‌ఆర్, గ్రాండ్ విటారా, ఇన్విక్టోలపై నగదు డిస్కౌంట్ కింద రూ.40 వేలు, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.20 వేలు, గ్రాండ్ విటారాపై రూ.50 వేలు నగదు డిస్కౌంట్‌తోపాటు అదనంగా రూ.1.05 లక్షల ఎక్స్ఛేంజ్ బోనస్ కింద అందిస్తున్నది.

ఏసీబీకి పట్టుబడిన ఇద్దరు ఎస్‌ఎఫ్‌ఏలు

• **కాఫీ షాప్ నిర్వాహకుల నుంచి రూ. 60 వేలు లంచం**

బంజారాహిల్స్,నవంబర్ 20: జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు(ఎస్‌ఎఫ్‌ఏలు) లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్ 18 పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఎస్‌ఎఫ్‌ఐలుగా సలీమ్‌ఖాన్, జీ రమేశ్ పనిచేస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలోని ఓ కాఫీషాపు వద్ద చెత్తాచెదారం వేస్తున్నారని, కిచెన్ వ్యర్థాలు ఎక్కువగా వస్తున్నాయంటూ నిర్వాహకులను వేధిస్తున్నారు. ఇటీవల కాఫీషాపు వద్దకు వెళ్లి తాము అడిగిన మొత్తాన్ని ఇవ్వకపోతే షాపును సీజ్ చేయిస్తామని బెదిరించారు. దీంతో షాపు నిర్వాహకులు ఏసీబీని ఆశ్రయించారు. నిర్వాహకుడి నుంచి రూ.60వేలు తీసుకుంటుండగా ఎస్‌ఎఫ్‌ఏ రమేశ్‌ను బుధవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఏ సలీం సూచన మేరకే లంచం తీసుకున్నానని చెప్పడంతో, అతడిని కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు.

ఏసీబీకి పట్టుబడిన జూబ్లీహిల్స్ సర్కిల్ ఎస్‌ఎఫ్‌లు సలీమ్‌ఖాన్, రమేశ్

ఏసీబీకి చిక్కిన ట్యాక్స్ ఆఫీసర్స్

అబిడ్స్: హైదరాబాద్ మలక్‌పేట్–2 సర్కిల్‌లో ఇద్దరు వాణిజ్య పన్నులశాఖ అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఓ వ్యక్తి బ్యాంక్ ఖాతాను డిఫ్రీజ్ చేయడానికి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ మహబూబ్‌బాషా రూ.లక్ష డిమాండ్ చేయగా, అతడు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత ఏసీటీవో సోమశేఖర్‌కు రూ.50 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి, ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు అడిగితే అవినీతి నిరోధకశాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేసి సమాచారం అందించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు.

నేడు రాష్ర్టానికి రాష్ట్రపతి

• **రెండు రోజులపాటు హైదరాబాద్‌లో పర్యటన**
• **కోటి దీపోత్సవంలో పాల్గొననున్న ముర్ము**

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు హైదరాబాద్‌కు రానున్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 6.20 నుంచి 7.10 గంటల వరకు రాజ్‌భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. 7.20 గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే కోటి దీపోత్సవంలో పాల్గొంటారు. అనంతరం రాజభవన్‌లో బస చేస్తారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో జరిగే లోక్‌మంథన్–2024 కార్యక్రమంలో ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.05 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి తిరుగుపయనమవుతారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా మంత్రి సీతక్కను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అన్ని అధికార కార్యక్రమాల్లో రాష్ట్రపతి ముర్ము వెంట రాష్ట్ర మంత్రి సీతక్క ఉంటారు.

హామీలు ఎగ్గొట్టి మహిళల పేరిట సభలా?

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి

హైదరాబాద్, నవంబర్ 20(నమస్తే తెలంగాణ): మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఆడబిడ్డల పేరిట సభలు నిర్వహించే అర్హత లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి పేర్కొన్నారు. వరంగల్‌లో సభ పెట్టి భద్రకాళి అమ్మవారు, సమ్మక్క సారలమ్మ సాక్షిగా మహిళలను అవమానించారని ఆరోపించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. హోంమంత్రి లేని రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. హామీలను మరిచిన సీఎం రేవంత్‌రెడ్డి విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, పెండ్లి చేసుకునేవారికి తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు.

కాంగ్రెస్ పాలనలో సర్కార్ ఆస్తుల హారతి

• **హిమాచల్‌ప్రదేశ్‌లో ఆవిరైన గ్యారెంటీలు : కేటీఆర్**

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): 'కాంగ్రెస్ పాలనలో సర్కార్ ఆస్తుల హారతి' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ట్వీట్ చేశారు. ఢిల్లీలోని హిమాచల్‌భవన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలు గ్యారెంటీలు ఇవ్వడం, అందినన్ని అప్పులు చేయడంతో ఆఖరికి ఆస్తులను జప్తు చేయించుకునే పరిస్థితి తెచ్చారని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం అప్పు చెల్లించకపోతే ఢిల్లీలోని హిమాచల్‌భవన్‌ను జప్తు చేస్తామని హైకోర్టు తీర్పు చెప్పిందని వివరించారు.

మహాధర్నాకు అనుమతిచ్చే ధైర్యం లేదా?

మహబూబాబాద్ మహాధర్నాకు అనుమతిచ్చేందుకు ధైర్యం లేదా చిట్టినాయుడు? అంటూ కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. 'నిమిషానికి 40సార్లు కేసీఆర్ రావాలే అని తెగ ఒర్లుతున్నవు. అసెంబ్లీలో కేసీఆర్ ముందు నిల్చునే మాట దేవుడెరుగు.. కనీసం మహబూబాబాద్ మహాధర్నాకు అనుమతిచ్చేందుకు ధైర్యం సరిపోవట్లేగా చిట్టినాయుడు' అని ఎద్దేవా చేశారు.

మేఘా సంస్థకు ఎన్‌హెచ్–163 పనులు

• **భూసేకరణలో సమస్యలతో ముందుకు సాగని పనులు**
• **మంత్రి కోమటిరెడ్డి సమీక్షలో అధికారులు**

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): విజయవాడ–నాగ్‌పూర్ సెక్షన్‌లో గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులను మేఘా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకున్నది. 300 కిలోమీటర్ల మేర పనుల్ని మేఘా సంస్థ నిర్మించనున్నది. విజయవాడ–నాగ్‌పూర్(ఎన్‌హెచ్–163జీ), హైదరాబాద్–నాగ్‌పూర్(ఎన్‌హెచ్–44) రహదారుల అభివృద్ధిలో భూసేకరణ సమస్యగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ మేరకు బుధవారం రోడ్డుభవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నివాసంలో నిర్వహించిన సమీక్షలో అధికారులు వెల్లడించారు. భూసేకరణలో ఇబ్బందులు లేని, సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో పనులు మొదలుపెట్టాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–మన్నెగూడ రోడ్లపై ప్రమాదాలు ఎక్కువగా జరిగి, ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, పనులు వేగవంతం చేయాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు.

పరీక్షల నిర్వహణపై ఇంటర్‌బోర్డ్ అధ్యయనం

హైదరాబాద్, నవంబర్ 20(నమస్తే తెలంగాణ): వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంపై దృష్టిపెట్టిన ఇంటర్‌బోర్డు.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విధానాలను అనుసరించాలన్న యోచనలో ఉన్నది. ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్షల్లో కమిషన్ అవలంబిస్తున్న ఉత్తమ విధానాలను ఇంటర్‌లో అమలు చేసేందుకు అధ్యయనం చేయనున్నది. అందుకోసం ఐదుగురు అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసింది. కాగా, ఇంటర్ వార్షిక పరీక్షలను పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడంలో భాగంగా ప్రశ్నపత్రాల ముద్రణ, పరీక్షా కేంద్రాలకు చేర్చడం, కాపీయింగ్ నివారణ వంటి అంశాల్లో టీజీపీఎస్సీ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. టీజీపీఎస్సీ తీసుకుంటున్న జాగ్రత్తలను అనుసరించాలన్న ఆలోచనలో ఉన్నారు. ఒక ట్రెండు రోజుల్లో బృందం అధ్యయనం చేయనున్నట్టు సమాచారం.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ–టెండరు నోటీసు నం.DRM/Works/SC/173-177/2024/OT, తేది : 19.11.2024

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు 17.12.2024న 14.00 గంటల వరకు ఇ–టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01: ఇ–టెండరు నం. 173_S_SC_24_OT, **పని పేరు:** SW-1) KZJ-BZA సెక్షన్: KDM-TAA స్టేషన్ల మధ్య కి.మీ.430/10-12 వద్ద సైజు 2x5.50x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.569ఎ (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. SW-2) KZJ-BZA సెక్షన్: KDM-TAA స్టేషన్ల మధ్య కి.మీ.430/18-20 వద్ద సైజు 2x5.50x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.569B (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 7,80,80,031/– **బయానా:** రూ. 5,40,400/– **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.02: ఇ–టెండరు నం. 174_S_SC_24_OT, **పని పేరు:** SW-1) KZJ-BZA సెక్షన్: TAA-MABD స్టేషన్ల మధ్య కి.మీ.433/2-4 వద్ద సైజు 2x5.50x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.574ఎ (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. SW-2) KZJ-BZA సెక్షన్: TAA-MABD స్టేషన్ల మధ్య కి.మీ.433/6–8 వద్ద సైజు 1x6.00x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.574B (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 5,57,69,451/– **బయానా:** రూ. 4,28,900/– **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.03: ఇ–టెండరు నం. 175_S_SC_24_OT, **పని పేరు:** SW-1) KZJ-BZA సెక్షన్: INK-KDM స్టేషన్ల మధ్య కి.మీ.418/2-4 వద్ద సైజు 1x6.00x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.548 (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. SW-2) KZJ-BZA సెక్షన్: INK-KDM స్టేషన్ల మధ్య కి.మీ.418/4-6 వద్ద సైజు 1x6.00x3.00m ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కొత్త బ్రిడ్జ్ నెం.550A (అడిషనల్ వెంట్ వే) (UP & DN లైన్ పోర్షన్) ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 4,27,25,162/– **బయానా:** రూ. 3,63,700/– **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.04: ఇ–టెండరు నం. 176_W_SC_24_OT, **పని పేరు:** SW-1) SC-WD & VKB-PRLI సెక్షన్ (DN లైన్): 1.377 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35 cmకు బల్లాస్ట్ కుష్యన్ రీకూప్‌మెంట్ మరియు పెంచుటతో సహా CTR (P). SW-2) SC-WD సెక్షన్ (UP & DN లైన్):అనెగ్జర్ ప్రకారం 17.15 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35 cmకు బల్లాస్ట్ కుష్యన్ రీకూప్‌మెంట్ మరియు పెంచుటతో సహా TSR (P). **సుమారు టెండరు విలువ:** రూ. 2,35,18,113/– **బయానా:** రూ. 2,67,600/– **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 45 (రోజులు).

క్ర.సం.05: ఇ–టెండరు నం. 177_NW_SC_24_OT, **పని పేరు:** PD[L-NZB సెక్షన్: SW-1) 4.847 కి.మీ. మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35 cmకు బల్లాస్ట్ కుష్యన్ రీకూప్‌మెంట్ మరియు పెంచుటతో సహా CTR (P). SW-2) 7.408 కి.మీ. మొత్తం పొడవు కొరకు TRR (P). SW-3) TFR (అన్ని ఫిట్టింగ్స్): 113.12 కి.మీ. పొడవు కొరకు PSC స్లీపర్ ట్రాక్‌పై ఫిట్టింగ్ (త్రూ రెనివల్. SW-4) TBR: LPJL నుండి NZB స్టేషన్ల మధ్య 93.666 కి.మీ. మొత్తం పొడవు కొరకు కి.మీ.83.605 నుండి 177.271 వద్ద BCM డీప్ స్క్రీనింగ్‌తో సహా, ట్రాక్ త్రూ బల్లాస్టింగ్. SW 5: TBR (P&C): DEN/NW/SC సెక్షన్ పరిధిలో 31 సెట్స్ (GDRA-5, KRMR-8, LPJL-12, STBD-6) BCM ద్వారా పాయింట్స్ మరియు క్రాసింగ్స్ డీప్ స్క్రీనింగ్‌తో సహా ట్రాక్ త్రూ బల్లాస్టింగ్. **సుమారు టెండరు విలువ:** రూ. 7,13,38,469/– **బయానా:** రూ. 5,06,700/– **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 45 (రోజులు).

1) టెండరుదార్లు ఇ–టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2) బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/ BG ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
3) ఏ కారణాలు తెలుపకుండా టెండరును రద్దుచేయు హక్కు రైల్వేకు కలదు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.

Sr.DEN/Co-ord/ సికింద్రాబాద్

ఇ–టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు రెండు ప్యాకెట్ల టెండరింగ్ విధానంలో ఇ–టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 01, NIT నం.: E29CTrD SC_38_2024-25, తేది: 19.11.2024. **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలో కాజీపేట్–విజయవాడ సెక్షన్ల మధ్య 3వ లైన్‌లో భాగంగా ఎలక్ట్రికల్ జనరల్ పనులతో సహా ''కాజీపేట్ యార్డ్ రోమోడలింగ్'' ప్రతిపాదన దృష్ట్యా ప్రస్తుతమున్న OHEకి మోడిఫికేషన్స్‌తో సహా 65 sq.mm కేటనరీ మరియు 107/150 sq.mm HDG కాపర్ కాంట్రాక్ట్ వైర్, LT సప్లై ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్స్‌తో 25kV, 50Hz సింగిల్ ఫేజ్ a.c, ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్ డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయుంచుట. **అంచనా వ్యయం:** రూ. 15,94,49,796.12/–, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ. 9,47,300/–, **డాక్యుమెంట్ ధర:** ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్ ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకోగలరు. **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, ముగింపు తేది: 20.12.2024న 15.00 గం.లు

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) బిడ్డరు బిడ్ సెక్యూరిటీని IREPS.gov.in ద్వారా ఏర్పాటు చేయాలి లేదా భారతీయ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్ రూపంలో దాఖలు చేయాలి. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం–VII ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు కాలవ్యవధిలో 90 రోజుల కాలవ్యవధి కొరకు అది చెల్లుబాటై వుండాలి. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, FDR మొదలగు వాటి ద్వారా మ్యానువల్ చెల్లింపులు అనుమతించబడవు.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్-I/(C)/ సికింద్రాబాద్

ఇ–టెండరు నోటీసు నం.453/ DRM/W/GNT

దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు 17–12–2024న 15.30 గంటల వరకు ఇ–టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1 **టెండరు ఐడి:** 2743, Sr. DEN/ DEN: వెస్ట్, **పని వివరణ:** SW-1) GNT-NDL సెక్షన్‌లో Br.No.311, 308, 333 & 325 వద్ద PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న స్టీల్ గర్డర్స్ రిప్లేస్‌మెంట్. SW-2) KCD-DKD స్టేషన్ల మధ్య కి.మీ.108/7-8 వద్ద Br.No.413ఎ కొరకు 25T యాగ్జిల్ లోడింగ్ స్టాండర్డ్ PSC స్లాబ్స్‌తో ప్రస్తుతమున్న 5x9015m గర్డర్స్ రిప్లేస్‌మెంట్. **సుమారు విలువ:** రూ. 5,61,80,117/– **బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,30,900/–

1. ఇ–బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేదీ 17–12–2024న 15.30 గంటల వరకు. సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ www. ireps.gov.inకు లాగాన్ అవ్వండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/ సవరణ ఇ–పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డివిజినల్ రైల్వే మేనేజర్, (పనులు), గుంటూరు.

టెండరు నోటీసు నం: MECH-DSL-GTL-24-25-e-Tn-7 & 8 తేది: 14.11.2024

దిగువ తెలిపిన పనుల కొరకు 09.12.2024న 12.00 గం.వరకు దిగువ సంతకందారు టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01, **టెండర్ నెం.**MECH-DSL-GTL-24-25-e-TN-7, తేది: 14.11.2024
వివరణ: లోకోమోటివ్ షెడ్, గుంతకల్ వద్ద ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (IMS) రీసర్టిఫికేషన్. **సుమారు విలువ:** రూ. 2,81,607.85, **బయానా:** రూ. 5,600/– **కాంట్రాక్ట్ కాలం:** మూడు సంవత్సరాలు, **టెండర్ ఫారం ధర:** 0.

క్ర.సం.02, **టెండర్ నెం.**MECH-DSL-GTL-24-25-e-TN-8, తేది: 14.11.2024
వివరణ: లోకోమోటివ్ షెడ్, గుంతకల్ వద్ద ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (EnMS) రీసర్టిఫికేషన్. **సుమారు విలువ:** రూ. 1,94,700.00, **బయానా:** రూ. 3,900/– **కాంట్రాక్ట్ కాలం:** మూడు సంవత్సరాలు, **టెండర్ ఫారం ధర:** 0.

ముగింపు తేది మరియు సమయం: 09.12.2024న 12.00 గం.కు.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి. టెండర్‌కు ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజినల్ మెకానికల్ ఇంజినీర్, లోకోమోటివ్ షెడ్, గుంతకల్
A1476

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

BIGGEST BLOCKBUSTER 3వ వారం

సంధ్య 35 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
తారకరామ ఎ/సి - కాచిగూడ 2.15,9.15
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.30
విజేత - బోరబండ 11.002.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వివిఎల్‌యస్ శ్రీదేవి - చిలకలగూడ 11.15,6.15
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 6.30,9.30
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,6.15
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 2.00,9.00
రాజ్యలక్ష్మీ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.30,2.30,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.30,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.55,4.25PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.10,7.40PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,4.10,11.10PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.15,4.15,7.40,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.15,4.10,7.30,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15,4.15,7.35,11.05
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.10,4.15,7.35,11.05
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,1.25,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10,4.50,11.15PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.05,4.25,11.05PM
PVR PRISM మాల్ -గచ్చిబౌలి 10.00,12.30,7.15PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.15,4.30,10.55PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.10,4.30,11.05PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.10,7.30,11.05PM
Cinépolis సుధ - శాలిబండ 12.40,4.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,4.20,11.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,2.40,6.15,9.50
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.15,2.50,6.25,10.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.40,7.30PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 11.15,2.50,6.25,10.00
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.25,3.00,6.35,10.10
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.00,7.30PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,1.00,7.30PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10,4.20,10.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20,10.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20,10.50PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.45,1.45,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 12.45,10.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.10,4.00,10.30PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,1.35,4.30,10.30
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.00,1.20,4.10,7.30,10.55
ఎఎఎ - అమీర్‌పేట్ 10.10,1.15,3.55,7.35,10.40
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.25,1.25,4.40,7.30,10.50
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.00,4.30,7.45,11.00
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,7.30PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.15,1.15,4.30,7.25,10.50
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.40,7.40,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30,1.30,4.30,7.35,10.40
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,6.00PM
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.20,4.30,10.50PM
సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.15,1.30,4.10,7.25,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45,1.30,4.50,11.15
JP జెపి ఎ/సి - చందానగర్ 10.15,1.25,4.35,7.40,10.50
GLOBAL CINEMAS LLP